# కర్నూలు | నంద్యాల వార్త

14 నవంబర్, 2022 సోమవారం పేజీలు 4


# ట్రాఫిక్ నుంచి కష్టాలు గట్టెక్కేనా..?



**నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్తః** జిల్లాకేంద్రమైన నంద్యాలలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు అధికమవుతుంది. పోలీస్, మున్సిపల్ శాఖ, పంచాయితీరాజ్‌శాఖ అధికారుల సమన్వయ లోపంతో పట్టణంలోని ప్రధాన కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సైతం పనిచేయడం లేదు. జిల్లా కేంద్రమైన తరువాత నంద్యాల పట్టణానికి పనుల నిమిత్తం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రోజుకు వేల మంది వస్తుంటారు. ద్విచక్రవాహనాలతో రోడ్లు నిండిపోయాయి. పోలీస్‌శాఖ వన్‌వేలను ప్రకటించినప్పటికి ఏవరు పాటించడం లేదు. వారి ఉదాసీన వైఖరీవల్ల పట్టణంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల మేరకు భారీ వాహనాలను రాత్రి 10 నుంచి ఉదయం 7 గంటలలోపు పట్టణంలో తిరగాల్సి ఉంటుంది. కానీ పట్టపగలు భారీ వాహనాలు పట్టణంలోకి వస్తుండడం ఇటీవల వ్యక్తి మరణించిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రధాన సెంటర్లు అయిన సంజీవ నగర్, శ్రీనివాససెంటర్, మున్సిపల్ కార్యాలయం, ఆత్మకూరు బస్టాండ్, ఎస్‌బిఐ కాలనీ, నూనెపల్లె ప్రాంతాల్లో విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది. వృద్ధులు, చిన్నారులు రోడ్డుదాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దాటాల్సి వస్తోంది. వాహనదారులు కూడ అత్యధిక స్పీడ్‌తో పట్టణంలో పయనిస్తున్నారు. వాహనాలకు కొంతమంది యువకులు సైలెన్సర్ తీసి అధికశబ్దం వచ్చే విధంగా ద్విచక్రవాహనాలను తోలుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. పట్టణంలో బైర్మల్‌వీధి, బంగారు అంగళ్ళ వీధి వన్‌వే ట్రాఫిక్‌గా పోలీసులు ప్రకటించారు. అయినప్పటికి ఏ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. దుకాణాల ముందు స్థలం లేకపోవడంతో కొనుగోలుకు వచ్చిన వారు వాహనాలను రోడ్డుపైనే ఉంచి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నారు. పద్మావతీనగర్, శ్రీనివాససెంటర్ ప్రాంతాల్లో..

2లో

# పుణ్యనది స్నానాలతో కిక్కిరిసిన పాతళగంగమ్మ..

**: భక్తులతో పోటెత్తిన శ్రీశైలం పురవీదులు**







**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్13, ప్రభాతవార్త:** కార్తికమాసం ఓ మంచి శుభప్రధమైన కాలం. ఈ మాసంలో భక్తులు ఎక్కువగా తాము మనస్సులో తలంచిన కోర్కలు నేరవేరుతాయని పుణ్యక్షేత్రాల సందర్శన, పూజలు నిర్వహిస్తు అత్యంత భక్తితో ఆ భగవంతుడిని వేడుకుంటుటారు. ఈ నేపథ్యాం లోనే శ్రీశైల మహాపుణ్యక్షేత్రం కార్తిక శోభతో భక్తుల సందడితో కళకళలాడుతుంది. క్షేత్రంకు నలువైపుల కూడా భక్తులు ఇసుక వేస్తే రాలనంతగా కిక్కిరిసిపోతున్నారు. భక్తులు వేకుజాముననే పాతళ గంగమ్మ వద్ద పుణ్య స్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు . క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు. శ్రీశైలంకు భక్తులు తరలివచ్చే రహదారులన్ని వాహనాల రద్దితో కీలోమీటర్ల మేర గంటల కోద్ది వాహనాలు క్కడివక్కడే నిలిచిపోతున్నాయి. కార్తికమాసం లో మూడవ ఆదివారం నాడు బక్తులు వేకువజామునుండే ఆలయాన్ని సందర్శిస్తున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారపు రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:'** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. కార్య నిర్వహణాదికారి ఎస్. లవన్న ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను, ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువజామున గం. 3.00 లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం. 4.30 ల నుంచి సాయంకాలం గం. 4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. ఈ రద్దిరోజులలో సామూహిక అభిషేక సేవాకర్తలకు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదే విధంగా రద్దిరోజులలో గర్బాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. ఉదయాస్తమానసేవ మరియు ప్రదోశకాల సేవకర్తలకు మాత్రం ఆయా సేవలని ఎంటిని జరిపించే అవకాశం కల్పించబడింది. ఈ సేవలకు పరిమితంగానే అనగా రోజుకు ఒక్కోక్క సేవకు 6 టికేట్లు మాత్రమే ఇస్తున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసమంతా క్యూకాంప్లేక్స్ లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కేట్లు మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదే విధంగా ఉదయం వేళలలో పాలు కూడా అందజేయబడుతున్నాయి.

**కార్తికదీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**అన్నప్రసాదాల వితరణ:** భక్తులకు అన్నదాన భవనంలో ఉదయం 10.30 నుండి 03.30 గంటల వరకు అన్నప్రసాదాల వితరణ చేయబడుతాయి. సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతాయి. క్యూకాంప్లేక్సు లో దర్శనానికి వేచి ఉండే భక్తులకు మంచినీరు, బిస్కేట్లు, అల్పాహారం అందజేయబడుతున్నాయి. రద్దిరోజుల్లో ఉధయం వేళలో క్యూకాంప్లేలో వేడిపాలను కూడా అందజేయడం జరుగుతుంది.

## పీఎం, సీఎంలను మర్యాదపూర్వకంగా కలిసిన..
# ఎంఎల్‌సీ అభ్యర్ధి రాఘవేంద్ర



**కర్నూలు విద్య నవంబర్13, ప్రభాతవార్త;** ప్రధానమంత్రి నరేంద్రమోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఏస్ జగన్మోహన్ రెడ్డి, గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీరాజు, కేంద్ర మంత్రి మురళీధరన్, మాజీ మంత్రి పురందేశ్వరి తదితరులను బీజేపీ పట్టభద్రుల ఎంఎల్‌సీ అభ్యర్థి న్యాయవాది, బిల్డర్ రాఘవేంద్ర నగరూరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రధాని మోడీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రముఖులను, మంత్రులను రాఘవేంద్ర కలుసుకున్నారు. బిల్డర్ సుబ్రహ్మణ్యం కుమారుడిగా వ్యాపారం పరంగా రాఘవేంద్ర కర్నూలు నగర వాసులకు సుపరిచితుడు. జిల్లా పెద్దాయనగా, ప్రముఖ వ్యాపారావేత్తగా పేరుపొందిన టీజీ వెంకటేష్ ఆశీస్సులు ఈయనకు మెండుగా ఉన్నాయి. కర్నూలు లో త్వరలో నూతనంగా నిర్మాణం చేయబోతున్న బీజేపీ పార్టీ కార్యాలయానికి తన సొంత ఆస్తి రూ. రెండు కోట్ల విలువచేసే స్థలాన్ని రాఘవేంద్ర విరాళంగా అందజేసారు. ఎంఎల్‌సీ అభ్యర్తిగా గెలిపిస్తే మరింత ప్రజాసేవ చేసుకునే అవకాశం ఉంటుందని ఎంఎల్‌సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు భావిస్తున్నారు.



# పఠనం...కఠినం..!

- అరచేతిలో పుస్తక ప్రపంచం..
- పుస్తకానికి మించిన నేస్తం లేదు..
- విజ్ఞానానికి గ్రంధాలయాలు దేవాలయాలు..
- నేటి నుంచి జిల్లా గ్రంధాలయాల వారోత్సవాలు



**కోసిగి, నవంబరు 13, ప్రభాతవార్త :** ""పుస్తకాలు లేని ఇల్లు ఆత్మలేని దేహం వంటిది.. మనిషి జీవితంలో పుస్తక ప్రాధాన్యం ఏమిటో, ఆ పుస్తకాలను నిక్షిప్తపరిచే గ్రంథాలయాల పాత్ర ఏమిటో చెప్పేందుకు వేల ఏళ్ల కిందట తత్వవేత మార్కస్ సిసిరో అన్న ఈ ఒక్క మాట చాలు.. గ్రంథాలయం సామాజిక సంపద, ప్రజలందరి అనుభవాలను భద్రపరిచే జ్ఞాన భాండాగారం.. ఇంతటి విలువైన గ్రంథాలయాల పరిస్థితి ఏమిటి.. గ్రంథాలయాల ప్రాభవం ఎందుకు మసక బారుతోంది.. గ్రంథాలయాల వారోత్సవాల్లో తెలుసుకోవాలిన విషయాలు ఏంటి"".. "ఆధునిక జీవనంలో మానవుడు యంత్రంలో మారి రోజువారి కార్యక్రమాల్లోనే సమయం వెచ్చిస్తూ పుస్తక పఠనం పక్కకు పెడుతున్నాడు. పఠనానికి ఆధారమైన గ్రంధాలయాలను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. దీంతో పఠనం కఠినంగా మారింది.. ప్రతి సంవత్సరం గ్రంధాలయాల వారోత్సవాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం వాటి సౌకర్యాలు మెరుగుపరచడంలో మాత్రం శ్రద్ధ వహించడం లేదు. దీంతో ఈ వారోత్సవాల లక్ష్యం నెరవేరడం లేదు". మానవుడి విజ్ఞానానికి గ్రంధాలయాలు దేవాలయాల వంటివి...'పుస్తకానికి మించిన నేస్తం లేదు'..."పాత చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకాన్ని కొను"కోవాలనే మహానుభావుల సూక్తి ఇప్పటికి నెరవేరడం లేదు. ఒకప్పుడు అరచేతిలో పుస్తక ప్రపంచంగా ఉన్న గ్రంధాలయాలు నిర్వీర్యమవుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో ఇంటర్నెట్ కారణంగా చాలామంది పుస్తక పఠనానికి దూరమవుతున్నారని చెప్పవచ్చు. గ్రంధాలయాలను పాలకులు పట్టించుకోకపోవడం వల్ల

2లో

# ప్రజలు ఉచిత వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**: తెలుగుదేశం పార్టీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జీ టిజి భరత్**

**కర్నూలు న్యూసిటి, నవంబరు 13, ప్రభాతవార్తః** ప్రజలు ఉచిత వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జీ టిజి భరత్ అన్నారు. ఆదివారం నగరంలో 48వ వార్డు పరిధిలోని రోజా దర్గా సమీపంలో షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన టిజి భరత్ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి వైద్యశిబిరాల్లో తమ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల ఏవరు నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి ప్రజాసేవ చేస్తున్న షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు భరత్ అభినందించారు. ఈశిబిరంలో 300 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మన్సూర్ అలిఖాన్, శాంతిరాం కంటివైద్యశాల ప్రతినిధులు సర్దాజ్ ఖాద్రి, దిలీప్ కుమార్, తేజశ్రీ, ట్రస్ట్ సభ్యులు ఖాన్ బ్రదర్స్, సద్దాం, రఫీక్, వారిష్, సిరాజ్ తదతరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు ఉస్కో అంటే.. పవన్ కళ్యాణ్ పరుగో.. పరుగు

- పవన్ కళ్యాణ్... ఓ కరెపాకు
- చంద్రబాబు స్క్రిప్ట్‌తో పవన్ కళ్యాణ్ నటన
- చంద్రబాబు దత్తపుత్రుడివి కుళ్లు కుతంత్ర రాజకీయాలు




**నంద్యాల క్రైం, నవంబరు 13, ప్రభాతవార్తః** చంద్రబాబునాయుడు ఉస్కో అంటే పవన్ కళ్యాణ్ పరుగులు పెడతారని ఒక జెండా, అజెండా లేకుండా చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్క్రిప్ట్‌తో నటిస్తున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ఆదివారం విలేఖరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్, వైసీపీ నాయకులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఒక కరెపాకులాంటివారన్నారు. అందరిని కరెపాకులా వాడుకొని వదిలి వేయడం చంద్రబాబు నైజమన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత, ప్రజాహిత పారదర్శక సంక్షేమ అభివృద్ధి పాలనను చూసి ఓర్చుకోలేని చంద్రబాబు ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ కళ్ల కుతంత్రాల రాజకీయాలు చేస్తున్నారని అరోపించారు. పేదల సొంతింటి కళలను నేరవేర్చడానికి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి ప్రజల యొక్క చిరకాల కోరికను నెరవేరుస్తున్నారు. నంద్యాలలో, వైజాగ్‌లో పేదలకు ఇళ్లను ఏర్పాటు చేయనియ్యకుండా అప్పటి తెదేపా పార్టీ వారు కోర్టు వెళ్లి అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇది కేవలం చంద్రబాబునాయుడు చేసిన పనేనని స్పష్టం చేశారు. చిత్తశుద్ది నిబద్ధత ఉంటే చంద్రబాబు పేదల సంక్షేమ అభివృద్ధి కోరుకునే వ్యక్తి అయితే కోర్టుకు వెళ్లెవారని కేసులు ఉపసంహారించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణ పేరుతో దెబ్బతింటుందంటూ కోర్టుకు వెళ్లడం జరిగిందనా ఆయన గుర్తుచేశారు. అయితే కోర్టు క్లీన్‌చిట్ ఇవ్వడం జరిగిందని త్వరలో పేదల కల నేరవేరబోతుందన్నారు. టిడిపి వేసిన మూడు కేసుల్లో ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో రెండు కేసులు గెలిచామన్నారు. అన్యాయం టిడిపి అయితే న్యాయం వైసీపీ వైపు ఉందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం, కళాశాలలు అభివృద్ధి వైపు వెళ్తుంటే టిడిపి పాలకులు కుళ్లుతో అడ్డం తగలుతున్నారని విమర్శించారు. జగనన్న కాలనీలు మోడల్‌సిటిగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. చంద్రబాబుతో పవన్‌కళ్యాణ్ లోపాయికారి ఒప్పందాలతో ప్యాకెజిలు తీసుకొని ముఖ్యమంత్రిపై అవాకులు చివాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా పవన్‌కళ్యాణ్ కుళ్లు కుతంత్రాలు మానుకోవాలని హితువు పలికారు. వైస్‌చైర్మన్ పాంషావలి, కో-అప్షన్ సభ్యులు సలాముల్లా, మాజీ కౌన్సిలర్లు పున్నాశేషయ్య, జాకీర్, అమృతరాజు, పార్థుడు, న్యాయవాది ప్రతాపరెడ్డిలు ఉన్నారు.

# మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ



**మహానంది, నవంబరు 13, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. కార్తీకమాసం ఆదివారం సెలవుదినం సందర్భంగా మహానందిక్షేత్రంలో భక్తుల రద్దీ పెరిగింది. తెల్లవారుజాము నుండే భక్తులు క్షేత్రానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీదృష్ట్యా ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ధ్వజస్థంబం వద్ద, నాగులకట్ట వద్ద భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

**భక్తుల అకలితీర్చిన అన్నదాతలుః** మహానంది క్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజు అన్నదానం హైదరాబాద్‌కు చెందిన శ్రీశైలం గౌడ్ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. క్షేత్రానికి వచ్చే భక్తుల అకలిని అన్నదాతలు తీర్చారు.

**కార్తీక వనభోజనంః** మహానంది క్షేత్రంలో కమ్మవారి సత్రం వారి అధ్వర్యంలో కార్తీక వనభోజనాలను ఏర్పాటు చేశారు. కుంభరశాలీ వాహన అధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నిర్వహించుకున్నారు.

# పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న పీఠాధిపతి

- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు



**మంత్రాలయం, నవంబర్ 12, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు తిరుచానూరులో కొలువైన శ్రీ పద్మావతి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. ఆలయ అధికారులు పీఠాధిపతికి పట్టువస్త్రాలు, ప్రసాదం అందించి ఆశీర్వదించారు. అంతకుముందు ఆలయ అధికారులు పీఠాధిపతికి ఘనంగా స్వాగతం పలికారు. పూలమాల వేసి ఘన స్వాగత సత్కారాలు చేశారు. వీరివెంట ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్ జోషి తదితరులు ఉన్నారు.



# వి.ఐ.పి కాటేజిల వద్ద నిఘానేత్రాలేక్కడ...?

**: భక్తుల భద్రతకు బరోసా ఉందా...?**





**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్13, ప్రబాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం నిత్యం భక్తుల రద్దితో కళకళలాడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. ఇక మహాశివరాత్రి, ఉగాది, కార్తికమాసం తదితర పర్వదినాల్లో లక్షాలాదిగా భక్త జనసందోహంతో క్షేత్రం నలువైపుల కిటకిటలాడుతుంటారు. అదే విదంగా మల్లన్న దర్శనబాగ్యం కోరకు వి.వి.ఐ.పి ల తాకిడి కూడా నిత్యం కోనసాగుతునే ఉంటుంది. క్షేత్రపరిదిలో దేవస్థానం వారు స్థలం కేటాయిస్తే దాతల సహకారంతో వి.ఐ.పి. కాటేజిల నిర్మాణాలు జరిగాయి. వి.ఐ.పి కాటేజిల్లో విడిది పోందే వారు అ స్థాయిలో దేవస్థానం నిర్ణయించిన బాడుగ చెల్లించి బస చేయడం జరుగుతుంది. ప్రముఖమైన వ్యక్తులైతేనే అక్కడ బసచేయగలుగుతారు. సామాన్య భక్తులకు అది సాద్యపడని విషయం. క్షేత్ర పర్యవేక్షణలో బాగంగా దేవస్థానం వారు నలుదిక్కుల నిఘానేత్రాలను బిగించి క్షేత్రపరిశీలన జరగుతుంటుంది. ఈ నేపద్యాం లోనే నిత్యం వి.ఐ.పి లు బసచేసే కాటేజిల వద్ద నిఘానేత్రాలను బిగించినట్లా...? బిగించనట్లా....? అనేది వెల్లడికావాల్సి ఉంది. బిగించి ఉంటే ఎన్ని కాటేజిలకు బిగించారు...? ఇంకా ఎన్ని కాటేజిలకు బిగించలేదు...? శ్రీగిరికే క్షేత్రంలో భక్తుల భద్రతకు బరోసా ఉన్నాట్లా...? లేనట్లా...? ఇటివలి కాలంలో వి.ఐ.పిలు బసచేసే కాటేజిల్లోనే వరుస దొంగతనాలు వెలుగు చూస్తున్నాయి. శ్రీగిరిలో భక్తుల సోమ్ముకు దొంగతనాలు పరంపర కొనసాగుతుంటే భక్తుల భద్రతకు మనం ఏం బరోసా ఇస్తున్నట్లు...? ఇంకా వెలుగు చూడని దొంగతనాలు ఏమైన ఉన్నాయా...? గత మాసంలో కూడా ఓ కాటేజిలో కూడా భక్తుడి నగదు కూడా దొంగతనం జరిగినట్లు క్షేత్రంలో చర్చించుకోవడం గమనార్హం. అదికాస్త మరువకముందే మరో భక్తుడు హైదరబాధ్‌కు చెందిన వారు చంద్రశేఖర్ కాటేజిలో బస చేసేందుకు దిగిన అనంతరం తమ విలువైన బంగారు అభరణాలు, నగదు దొంగతనంకు గురిఅయిన సంగతి మరోమారు వెలుగుచూసింది. భక్తులు స్థానిక పోలిస్ ష్టేషన్‌లో పిర్యాదు ఇవ్వడంతో విషయం బయటికి పోక్కింది. అది కూడా పెద్ద మొత్తంలో పోయిందని భక్తుడు చెప్తుండడంతో పోలిసు ఉన్నాతాదికారుల పర్యవేక్షణలో విచారణ వేగవంతమైంది. ఇప్పటికే దేవస్థానం కాటేజిల వద్ద ఒప్పంద, పోరుగుసేవల ద్వారా పనులను నిర్వహిస్తున్న పలువురి సిబ్బందిని పోలిసులు విచారించడం జరుగుతుంది. ఇది ఇంటి దొంగల పనా, లేక బయటి వక్తుల పనా అన్నది పోలిసు విచారణలో తెలనుంది. ఇప్పటికైన దేవస్థానం అదికారులు ఇటువంటి సంగతులు మరొమారు పునరావృతం కాకుండా చూడాల్సిన భాధ్యత ఉంది. శ్రీశైలక్షేత్రం అంటే భక్తుల నమ్మకాన్ని వమ్ముకాకుండా చూసే భాధ్యత క్షేత్రపాలకులదే కదా.

# పఠనం...కఠినం..!

**తరువాయి..** అందుబాటులో ఉన్న గ్రంధాలయాల నిర్వహణ కూడా ఇబ్బందిగా మారినట్లు తెలుస్తోంది. ఉన్న తక్కువ పాటి గ్రంధాలయాల్లో ఉద్యోగులు అధిక పని ఒత్తడితో అనేక ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు. ఫర్నీచర్, సిబ్బంది కొరత ఇప్పటికి తీరడం లేదు. ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ చట్టం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు గ్రంధాలయాల సేవలు అందించేందుకు జిల్లాలో 1960లో 16 గ్రంధాలయాలతో మొదలయింది. 1969లో గ్రంధాలయ చట్టానికి మార్పు తెచ్చి అప్పటి వరకు ఉన్న లోకల్ లైబ్రరీ అథారిటి అన్న పేరును మార్చి జిల్లా గ్రంధాలయ సంస్థగా ఏర్పాటు చేశారు. 1969 నుంచి 1983వరకు 22 శాఖ గ్రంధాలయాలు, ఒక కేంద్ర గ్రంధాలయం నిర్వహించారు. 1986లో మండల వ్యవస్థ వచ్చిన తరువాత గ్రంధాలయాని తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాన్ని జిల్లాలో అన్ని మండలాలను కలుపుతూ అదనంగా 44 శాఖ గ్రంధాలయాలు ఏర్పాటు చేశారు.

**గ్రంధాలయంలో సభ్యత్వం:**
జిల్లాలోని గ్రంధాలయాల్లో దాదాపు 60 వేలు మంది సభ్యులుండగా, 13లక్షల 60వేలు పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఇక కర్నూలు కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో 10 వేలు మంది సభ్యులున్నట్లు తెలుస్తోంది. ఇందులో 65 వేలు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని సంబందితశాఖ అధికారులు తెలుపుతున్నారు. శాఖ గ్రంధాలయాల్లో 35వేలు మంది సభ్యులుండగా, 3లక్షల 20వేలు పుస్తకాలు చదువరులకు సమీపంలో ఉన్నాయి.. ఇందులో 5876 మంది పఠనం చేస్తున్నట్లు అంచనా.. జిల్లాలో 310 గ్రామ గ్రంధాలయాలుండగా, అందులో 9 వేలు పుస్తకాలు ఉన్నట్లు, 1500 మంది ప్రతిరోజూ పుస్తక పఠనం చేస్తున్నట్లు సంస్థ అధికారుల ద్వారా తెలుస్తోంది.

**ఉద్యోగుల కొరత:**
గత పదేళ్లతో పోలిస్తే రోజువారిగా పుస్తక పఠనం చేసేవారి సంఖ్య తగ్గినట్లు గ్రంధాలయాల్లో ఏర్పాటు చేసిన పేరు నమోదు రిజిస్టర్ ద్వారా తెలుస్తోంది. కారణం సరైన ఉద్యోగులు లేకపోవడం, ఉన్న చోట ఇంచార్జిలు వ్యవహారించడం, సకాలంలో గ్రంధాలయాలు తెరవక పోవడం చాలా చోట్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో పాఠకులు గ్రంధాలయాలకు రాలేకపోతున్నట్లు తెలుస్తోంది. అలాగే టైపిస్టులు, అటెండర్లు లేకపోవడం, వాచ్‌మెన్‌లు, ముఖ్యంగా లైబ్రేరియన్‌ల నియామకం చేపట్టకపోవడంతో ఉద్యోగుల కొరత తీవ్ర స్థాయిలో ఉందని చెప్పవచ్చు..

**లైబ్రరీలకు భవనాల పరిస్థితి అధ్వానం:**
జిల్లాలో అనేక చోట్ల గ్రంధాలయాలు ప్రైవేట్ భవనాలలో నిర్వహిస్తున్నారు. సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాలలో ఈ గ్రంధాలయాలు కొనసాగుతున్నాయి..అయితే వీటి నిర్వహణకు సంబందించి భవన యాజమానులు ఏలాంటి శ్రద్ద కనపరచక పోవడంతో పరిస్థితి అధ్వానంగా తయ్యారయింది. జిల్లా కేంద్రంతో పాటు మరో కొన్ని చోట్ల మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి... ఇప్పటికి పలు ప్రాంతాల్లో ఇవి అద్దె భవనాల్లో కొనసాగుతుండడంతో పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండక పోవడంతో పాఠకులు నిరాశతో గ్రంధాలయాలకు రాలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం ప్రతి సంవత్సరం నామ మాత్రంగా గ్రంధాలయాల వారోత్సవాలు నిర్వహిస్తూ శాఖ అధికారులు, పాలక వర్గం చేతులు దులుపుకుంటున్నారు. విజ్ఞానాన్ని అందించే దేవాలయాలు ఇలా నిర్వీర్యం అవుతున్నా పాలక వర్గం ఏమాత్రం చర్యలు తీసుకోక పోవడం దురదృష్టకరమని పాఠక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**నేటి నుంచి గ్రంధాలయాల వారోత్సవాలు:**
55వ జాతీయ గ్రంధాలయాల వారోత్సవాలను జిల్లాలోని అనేక గ్రంధాలయాల్లో నవంబరు 14 నుంచి 20వ తేది వరకు నిర్వహిస్తున్నారు.. విద్యా విధానాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహిస్తారు... ఈ వారోత్సవాల్లో వారం రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు..అలాగే జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, వకృత్వ పోటీలతో పాటు, పలు విద్యా విషయ పరిజ్ఞాన పోటీలను నిర్వహించి చివరి రోజున వారోత్సవాల ముగింపు వేడుకల్లో పలువురు అధికారులు ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తారు..

## ట్రాఫిక్ నుంచి కష్టాలు గట్టెక్కేనా..?

**తరువాయి..** కళాశాలలు, పాఠశాలల ఉండడంతో ఉదయం సమయంలో సాయంత్రం సమయంలో రద్దీగా ఉండడం వల్ల నిరంతరం ప్రజలు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. పోలీసులు కూడ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిచేవారికి జరిమానాలు విధించడంతో సరిపెట్టుకుంటున్నారు. యువకులు ద్విచక్ర వాహనంపై ముగ్గురు, నలుగురు ప్రయాణం చేస్తు ఉన్నారు. పోలీసులు కూడ చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. ట్రాఫిక సిగ్నల్స్ కోసం గతంలో లక్షల రూపాయల నిధులు ఖర్చుచేశారు. కానీ అలంకార ప్రాయంగానే ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయి. వాటిని బాగుచేయాల్సిన అవసరం ఉందని పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి




**నంద్యాల హాస్పటల్, నవంబరు 13, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో మంచినీటిని సక్రమంగా సరఫరాచేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి సోమన్న, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సిపిఐ నాయకులు నాగేశ్వరయ్య, ఈశ్వర్, సాంబశివుడు సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని వార్డుల్లో ప్రజలు వాటి సమస్యపై చెప్పడం జరిగింది. అన్ని వార్డుల్లో రెండు రోజులకోకసారి నీటిని విడుదల చేయడం, కొన్నిఏరియాల్లో కలుషితమైన, రంగుమారిన నీరు రావడం జరుగుతుందన్నారు. వేసవికాలం అయిపోయినా కూడ రెండురోజులకోకసారి నీటిని విడుదల చేయడం బాధకరమనా ్నరు. మున్సిపల్ కమిషనరు పట్టణ ప్రజలకు సమాధనం చెప్పాలని వారు కోరారు. ఎక్కడైతే పైపులు లీకై రంగుమారిన నీరు వస్తుందో ఆవార్డులో అధికారులు పరిశీలన చేసి ప్రజలు అంటురోగాల భారీన పడకుండా చూడాలన్నారు. ఏదిఏమైనా మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.

## భక్తిభావంతో జీవనం సాగించడం ఆనందమయం



**వెల్దుర్తి, నవంబర్13, ప్రభాతవార్త :** భక్తిభావంతో జీవనం సాగించడం ఆనందమయమని పారిశ్రామికవేత్త తిరివీధిసాయిప్రసాద్ అన్నారు. స్థానిక మెయిన్‌బజార్‌లో ఉన్న సాయి మందిరంలో పుట్టపర్తిసాయిబాబా జయంతిని పురస్కరించుకొని గత 2 రోజులుగా అఖండ భజనలు, సాయికీర్తనలు చేస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా కమిటీ నిర్వాహకులు భక్తులందరికి అల్పాహారం,ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన కమిటీ సభ్యులు తిరివీధి సాయిప్రసాద్,తిరివీధి కిశోర్,సురేష్‌యాదవ్,రమణాచలం,టి.ప్రకాష్,చిన్ని శ్రీనివాసులు,టి.మురళిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్న వెల్దుర్తి 108అంబులెన్స్ పైలెట్




**వెల్దుర్తి, నవంబర్13, ప్రభాతవార్త :** సేవారత్న నేషనల్ అవార్డు–2022 సంవత్సరమునకు గాను వెల్దుర్తి 108అంబులెన్స్ సర్వీస్ పైలెట్‌గా ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తున్న షేక్.ఉస్మాన్‌బాష ఆదివారం భారతదేశ రాజధాని న్యూఢిల్లీలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మాన్‌బాష మాట్లాడుతూ జాతీయ అవార్డు కమిటీ ఈ ఏడాది ఆగస్టు 23న ఎంపికైనట్లు ప్రకటించి,అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ ఛైర్మెన్,బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ అవార్డు ఆహ్వానపత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్‌ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డును తనకు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియాలోని 26 రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్‌కి హాజరయ్యారని తెలిపారు. ఈ అవార్డు వచ్చేందుకు కృషిచేసిన బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లారాధాక్రిష్ణకు ఏపి రాష్ట్ర అధ్యక్షులు జంపన శ్రీనివాస్‌గౌడ్‌కు అవార్డు గ్రహిత షేక్.ఉస్మాన్‌బాష ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు ఉస్మాన్‌కు దక్కడంపై వెల్దుర్తి మండల ఏపియుడబ్ల్యూజె కమిటీ కార్యవర్గం,మండల ముస్లిం సోదరులు,అంబులెన్స్ సిబ్బంది,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హారిసింహానాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ కష్టపడే మనస్తత్వం గల వ్యక్తికి అరుదైన గౌరవం దక్కిందన్నారు.

## బేస్‌బాల్ క్రీడలలో ప్రతిభ కనపరచిన గోనెగండ్ల విద్యార్థిని

– అభినందించిన ఎమ్మెల్యే,పాఠశాల సిబ్బంది



**గోనెగండ్ల నవంబరు 13 ప్రభాతవార్త :** జాతీయ బేస్‌బాల్ క్రీడలో ప్రతిభ ఛాటిన రాజేశ్వరి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి,కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి విద్యవతి అభినందించారు. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి శాలువ కప్పి పూలమాలతో అభినందించారు. గత రెండు రోజుల క్రితం పంజాబ్ రాష్ట్రంలో జరిగిన జాతీయ బేస్‌బాల్ క్రీడలలో రాజేశ్వరి తన ప్రతిభను చాటి పథకాలు,మెడల్‌ను సాధించింది. పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిందని విద్యవతి అన్నారు. రాజేశ్వరి గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి చదువుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీఈటీ మాస్టర్ కళ్యాణి తల్లిదండ్రులు శ్రీరాములు,మునేశ్వరి,సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం గ్రంథాలయాధికారి

**మిడుతూరు, నవంబర్13, ప్రభాతవార్త ;** నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మిడుతూరు గ్రంథాలయ అధికారి పరిమళ చెప్పారు. గ్రంథాలయ లక్ష్యాలను మరింతగా వివరిస్తూ వివేకవంతమైన తరాన్ని రూపొదించే లక్ష్యంతో వాటిని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశ్యంతో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా 14వ తేదీన బాలల దినోత్సవం 15న పుస్తక ప్రదర్శన, 17, 18న పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వపు పోటీలు నిర్వహిస్తామన్నారు. 19న మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం వేడుకలు ఈనెల 20న గ్రంథ్యాలవారోత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందని, ప్రతిఒక్కరూ వారోత్సవ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ సహకరించాలని చెప్పారు.

## ఆర్థిక సహాయం అందించిన పోచిమిరెడ్డి సేవాదళ్



**పత్తికొండ, నవంబర్13, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణానికి చెందిన పింజరి చాంద్‌బీ కుమార్తె షబీనాభాను అనంతపురం జిల్లాలో రెడ్డిపల్లె అగ్రికల్చర్ డిప్లమో కోర్సు చదువుకునేందుకు పోచిమిరెడ్డి సేవాదళ్ ఆ విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థిని చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో అలాగే కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో తండ్రి మృతి చెందడంతో విద్యార్థిని చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో పోచిమిరెడ్డి సేవాదళ్ ఇలాంటి సేవలు చేస్తుందని సేవాదళ్ సభ్యులు తెలిపారు. భవిష్యత్‌లో భావితరాల పౌరులు కానున్న నేటి విద్యార్థులకు ఆర్థికసహాయం అందించడంలో సేవాదళ్ అండగా ఉంటుందన్నారు. పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి పేద,బడుగు,బలహీన వర్గాల వారికి అండగా ఉంటారన్నారు. మురళీధర్‌రెడ్డి సేవలు పత్తికొండ పట్టణంలో ఉపాధి లేనివారికి కూడా ఉపాధి కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలను మా సేవాదళ్ ఎప్పుడు నిర్వహిస్తూనే ఉంటుందని సభ్యులు తెలిపారు.

## హంద్రీనీవా ప్రధాన కాలువకు నీటిని బంద్ చేస్తే హంద్రీనీవా ఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం




**దేవనకొండ నవంబరు 13ప్రభాతవార్త :** హంద్రీనీవా ప్రధాన కాలువకు పదేపదే నీటి సరఫరాను నిలుపుదల చేస్తే పెద్ద ఎత్తున రైతాంగాన్ని సమీకరించి హంద్రీనీవా ఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ హెచ్చరించారు. ఆదివారం మంద్రీనీవా ప్రధాన కాలువకు గత మూడు రోజులగా నీటి సరపరాను బంద్ చేయడన్నినిరసిస్తూ ఏపీ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు రైతు సంఘం సీనియర్ నాయకులు తెన్నేకల్ శ్రీరాములు అధ్యఓతన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిజి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాద్యక్షులు బి. వీరశేఖర్‌లు మాట్లాడుతూ గత 20 రోజుల వ్యవధిలోనే హంద్రీనీవా ప్రధాన కాలువకు నీటిని రెండువసారి నిలుపుదల చేయడంతో హంద్రీనీవానీటి ఆధారంతో సాగు చేసుకున్న వందల ఎకరాల పంటలు వేసిన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వెంటనే ప్రధాన కాలువ నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పందికొన రిజర్వాయర్‌లో నీరు అడుగట్టక ముందే ప్రధాన కాలువకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు నష్టపోకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం ప్రజాసంఘాల నాయకులు రంగారెడ్డి,దస్తగిరి,ఆశోక్,నగేష్,యూసుఫ్‌బాషా,మహేంద్ర,రాముడు,బ ండ్లయ్య రైతులు పాల్గోన్నారు.

## పిహెచ్‌ఎస్ హైబ్రిడ్‌తో మిరప పటంలో అధిక దిగుబడులు



**దేవనకొండ నవంబరు 13ప్రభాతవార్త :** ప్రభాకర్ సీడ్స్ కంపెనీకి చెందిన యశ్వంత్–28అనే రకం మిరప సీడ్స్‌తో రైతులు అధిక దిగుబడులుపొందవచ్చని మార్కెటింగ్ మేనేజర్ కిరీటి,సేల్స్ మేనేజర్ మురళికృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన చాకలి హనుమంతు అనే రైతు పొలంలో వెంకట సాయి ట్రేడర్స్ డిస్ట్రిబ్యూటర్ వేణు ఆధ్వర్యంలో ప్రభాకర్ సీడ్స్ వారి యశ్వంత్ –28రకం మిరప పటం క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆశాజనకంగా దిగుబడులు వచ్చిన మిరప పంట క్షేత్ర పరిశీలనకు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి పరిశీలించారు. మిరప పంట సాగు,సస్యరక్షణ చర్యలు,ఎరువులు వాడకం,యాజమాన్య పద్దతులు తదితర అంశాలను రైతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ సీడ్స్ కంపెనీ ప్రతినిదులు మాట్లాడుతూ అన్ని రకాల కూరగాయల పంటలకు సంబందించిన నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటలో ఉండేటట్లు చర్యలు తీసుకున్నామన్నారు. యశ్వంత్–28 అనే రకం మిరప పంట తెగుళ్లను తట్టుకునే స్వభావం కలిగి ఉండి ఎకరాకు 30 నుండి 40 కింటాల దిగుబడి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటసాయి ట్రేడర్స్ డిస్ట్రిబ్యూటర్స్ వేణుగోపాలరావు,మిరప పంట క్షేత్ర పరిశీలనకు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులుహాజరయ్యారు.

## నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గడివేముల, నవంబర్13, ప్రభాతవార్త ;** గడివేములలోని స్థానిక గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆదివారం తెలిపారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించడం, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, 18న పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుందని, కావునా గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి కోరారు.

## నేటి నుండి జరిగే 55వ గ్రందాలయ వారోత్సవాలను విజయవంతము చేయండి

**కోవెలకుంట్ల, నవంబరు 13, ప్రభాతవార్త :** నేటి నుండి జరుగుతున్న 55వ గ్రందాయల వారోత్సవాలను విజయ వ ంతము చేయాలని కోవెలకుంట్ల, అళ్లగడ్డ, సంజామల దొర్నిపాడు గ్రందాలయ అధికారులు పి.రామదాసు, తిమ్మారెడ్డి, పుల్లయ్యలు కోరారు. అదివారము వారు మాట్లాడుతూ నేటి ఈ నెల 14వ తేది వరకు జాతీయ గ్రందాలయ వారోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు జారీ చేసిందన్నారు. ఈకార్యక్రమములో విద్యార్థీనీ,విద్యార్థులకు వ్యాస రచన. పోటీలు, పుస ్తక ప్రదర్శణ, అటలపోటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున అనంగా 20-11-2022బహుమతులు అందిజేయడము జరుగుతుందని చెప్పారు. కావున అయా పట్టణాల్లో జరిగేవారోత్సవాల్లో విద్యార్థులు పాల్గొని విలువైన బహుమతులను సొంతము చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.



## అనారోగ్యానికి గురై కోలుకోలేనని వివాహిత ఆత్మహత్య

**వెల్దుర్తి, నవంబర్13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాశాపురం గ్రామానికి చెందిన కురువ లక్ష్మమ్మ అనారోగ్యానికి గురై కోలుకోలేనని తలంచి జీవితంపై విరక్తి చెంది ఈనెల 10న గురువారం ఎవరు లేని సమయంలో పురుగుల మందు త్రాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే కోలుకోలేక ఆదివారం కురువ లక్ష్మమ్మ(70) మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆమెకు గత 5 సంవత్సరాలుగా ఆయాసం,రక్తహీనత, కడుపునొప్పితో తరచూ బాధపడుతూ ఉండేదని ఆమె మనుమడు అయ్యస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రామమోహన్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## రామళ్లకోటలో ఇరువర్గాలపై కేసు నమోదు

**వెల్దుర్తి, నవంబర్13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో ఆదివారం ఆర్‌ఎంపి డాక్టర్ సద్దాం ఉస్సేన్‌కు అదే గ్రామానికి చెందిన చింతకాయల శేఖర్ ఫోన్ చేసి ఆరోగ్యం బాగా లేదు వైద్యసేవలు అందించాలని కోరగా అతను వెళ్లి వైద్యసేవలు అందించి తిరిగి బయలుదేరాడు. ఆ సమయంలో పాతగొడవలు మనస్సులో పెట్టుకొని సద్దాం ఉస్సేన్‌పై బోయపేటకు చెందిన మనోహార ,చింతకాయల రాజు,మహేంద్ర, శేఖర్,మనోజ్‌లు కొట్టినట్లు ఆతర్వాత ఇరువురు గొడవ పడినట్లు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. దీంతో వెల్దుర్తి ఎస్సై రామమోహన్‌రెడ్డి ఇరువర్గాలపై కేసు నమెదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

## డీయస్సీ 2008 టీచర్స్ ఆత్మీయ సమావేశం



**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త ;** స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆదోని పురపాలక సంఘం నందు 2008 డీయస్సీ ద్వారా నవంబర్ 10వ తేదీ విధుల్లో చేరిన ఉపాధ్యాయులు 12 సంవత్సరాలు పూర్తి అయినందున ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తూ కర్నూలు, నంద్యాల, హిందూపూర్ ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తితో పాటు ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవడం వల్ల మరింత ఉత్సాహంతో పని చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీయస్సీ 2008 ఉపాధ్యాయులు గురు, మల్లి, వీరచంద్రయాదవ్, బసవరాజు, మహేంద్రరెడ్డి, రామకృష్ణుడు, జానీబాషా, జమాల్, బసవరాజు, బి.శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, కవిత, అనిత, సుజాత, అబిదా తదితరులు పాల్గొన్నారు.

## 'భక్తి శ్రద్దలతో గీతా పారాయణం ..'



**కొలిమిగుండ్ల, నవంబరు 13, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని లలితాసుందరేశ్వరస్వామి ఆలయంలో గీతా పారానం కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వేత్తలు, భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కార్తీక మాసం మూడవ ఆదివారం పురష్కరించుకొని సీనియర్ జర్నలిస్ట్, ఆధ్యాత్మిక వేత్త సూర్యనారాయణరెడ్డి, స్వర్ణగౌరి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లలితాసుందరేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గీతా పారాయణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, తెలుగు పండిట్ వైవిఎస్ నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, నాగేశ్వరరెడ్డి, కదిరెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**పగిడ్యాల, నవంబరు 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల గ్రంథాలయంలో సోమవారం 14వతేదీనుండి 20వతేదీవరకు 55వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్న ్నట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అదివారం తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ 14నబాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమ కారులను సమ్మరించుకోవడం, 17న స్వాతంత్ర పోటాలపై ప్రసంగాలుంటాయన్నారు. 18న స్వాతంత్ర్య ఉద్యమంపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్‌పోటీలు, 19న మహిళా దినోత్సవం, సాధికారత, దిశా చట్టంగురించి అవగాహన వుంటుందన్నారు. 20న అక్షరాస్యత దినోత్సవం విద్యార్థులకు చదవడం మాకు ఇష్టంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. వారోత్సవాల సందర్భంగా 14నుండి 20వతేదీవరకు అపరాదరుసుము లేకుండా పుస్తకాలు స్వీకరించవచ్చనీకె.మద్దమ్మతెలిపారు.

## ప్రచార అర్బాటాలే కానీ ప్రభుత్వ పనితీరు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు

– ప్రజలకు అందుబాటులోకి రాని జగనన్న కాలనీలు



**కర్నూలు విద్య, నవంబరు 13, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధ్వర్యంలో 12,13,14 తేదిల్లో నిర్వహించు జగనన్న ఇల్లు పేదలంరికి కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాణ్యం నియోజకవర్గంలో పాణ్యం, కోణిదేదు, గోనవరం, భూపనపాడు, మద్దూరు, కొండజూటూరు, గోరుకల్లు, గడివేముల, గని గ్రామాల్లో జనసేన పార్టీ కరూ ్నలు జిల్లా నాయకులు పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ చింతా సురేష్‌బాబు పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలు కొన్ని పూర్తిగా వాగులు, వంకలు, స్మశాన వాటికల్లో కొండప్రాంతాల్లో కేటాయించారని మౌలిక వసతుల కోసం రూ.34 వేల కోట్ల సొమ్మును ఏంచేశారని ప్రశ్నించారు. ఏ ఒక్కచోట నీరు, కరెంటు, మౌలిక వసతులు కల్పించలేదని టివిల్లో, పేపర్లో ప్రకటనలకే పరిమితమై ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. జగనన్న కాలనీల్లో ఒక శాతం కూడ వసతులు కనిపించడం లేదన్నారు. ప్రచార అర్బాటాలే కానీ ప్రభుత్వ పనితీరు క్షే త్రస్థాయిలో లేదన్నారు. ప్రతిఒక్క జగనన్న కాలనీని సందర్శించామని త్వరలో సోషల్ అడిట్‌ను విడుదల చేసి ప్రజలకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, నిర్లక్ష్య వైఖరిని ప్రజలకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ముంజునాథ్, సుధాకర్, బజారీ, షబ్బీర్, సతీష్,భాస్కర్, ఉశేన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేంపెంటలో గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం

**పాములపాడు రూరల్, నవంబరు13, ప్రభాతవార్త:** నేడు వేంపెంట గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శివనాగలీల ఆదివార ఒప్రకటనలో తెలిపారు. ఎంపిడివో మాట్లాడుతూ కార్యక్రమానికి ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ ముఖ్యఅతిధిగా పాల్గొంటారని మండలాధికారులు,ప్రజలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపిడివో కోరారు.

## బలిజ సంఘీయులకు రాజకీయ రంగంలో
# అధిక ప్రాధాన్యత ఇస్తా : ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె,నవంబర్13,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కాశయ్యతోట ఆవరణంలో శ్రీకృష్ణ దేవరాయ బనగానపల్లె మండల బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరయ్యారు.బలిజ సోదరులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యేకు శాలువ,పూలమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం మండల అభివృద్ధి అధికారికి ఏ.శివరామయ్యను శాలువ కప్పి,పూలమాలలతో సత్కరించారు.అనంతరం తమ బలిజ సంఘీయులకు తమ పట్టణంలో ఒక కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.అలాగే తమ కులదైవమైనటువంటి శ్రీకృష్ణదేవరాయుల విగ్రహాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కోరారు.అలాగే యాగంటి దేవస్థానంలో బలిజ సంఘీయులకు అన్నదాన సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయిస్తానని చెప్పి గత కార్తీకమాస వనభోజన మహోత్సవంలో హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి బలిజ సంఘం మండల అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు,నీలి శ్రీనివాసులు,సూరా కిశోర్‌లు తీసుకువెళ్లారు.అలాగే యాగంటి దేవస్థానం,నందవరం చౌడేశ్వరిదేవస్థానం పాలక మండలి ఏర్పాటులో బలిజ సోదరులు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని బలిజ సంఘీయులు తమకు ఆత్మీయులని,తమ కుటుంబ సభ్యుల్లో ఒకరని చెప్పారు.గత కార్తీకమాసంలో యాగంటిదేవస్థానం ఆవరణంలో స్థలాన్ని కేటాయిస్తానని ఇచ్చిన హామీని తనకు గుర్తుందని అందులో భాగంగానే యాగంటిదేవస్థానం ఆవరణంలో కలెక్టర్ చొరవతో స్థలసేకరణ ఏర్పాటు చేయడం జరుగుతుందని త్వరలోనే బలిజ సంఘీయులకు స్థలాన్ని కేటాయిస్తానని చెప్పారు.అలాగే బనగానపల్లె పట్టణంలో యాగంటిపల్లె రహదారి నుండి జీఎం టాకీస్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం జరుగుతుందని రోడ్డు వెడల్పు అనంతరం బలిజ సంఘీయుల కులదైవమైన శ్రీకృష్ణదేవరాయుల విగ్రహం ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు ఖచ్చితంగా అందిస్తానని బలిజ సంఘీయులకు హామీ ఇచ్చారు.అలాగే బలిజ సంఘం కోరిన విధంగా యాగంటి దేవస్థానం,నందరం చౌడేశ్వరిదేవి నూతన పాలక మండలి ఏర్పాటులో బలిజ కులస్థులకు ఖచ్చితంగా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు.అంతేకాకుండా


బలిజ సంఘీయులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

రాజకీయపరంగా కూడా బలిజ సంఘీయులకు తన వంతు సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోస్తా,ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కాపు,బలిజ కులస్థులకు పెద్దపీట వేసి శాసనసభ్యులుగా,మంత్రులుగా,ఉపముఖ్యమంత్రులుగా రాజకీయరంగంలో వారికి పెద్దపీట వేయడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా కాపు కులస్తులకు కాపునేస్తం ద్వారా ప్రతి సంవత్సరం రూ.15వేలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల బలిజ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు నీలి శ్రీనివాసులు,సూరా రామసుబ్బయ్య,సూరా కిశోర్,నీలిపుల్లన్న, రామకృష్ణాపురం రవి,పలుకూరు రమేష్,గోవిందిన్నె వెంకటయ్య,శంకర్‌రెడ్డి,మధు,చెరువుపల్లె సూర్యనారాయణరెడ్డి, కొత్తపేట తోకల నారాయణ,జోలాపురం నాగార్జునరెడ్డి,గాలి ప్రసాదరెడ్డి,సుధాకర్,శివారెడ్డి ,బలరాముడు,రామేశ్వరుడు ,శివుడు,మల్లికార్జున,హరిబాబు,రామసుబ్బయ్య,శ్రీనివాసులు,రఘు,గుడిపాటి తిమ్మారెడ్డి,గోపాల్,నాగేశ్వరరావు, దొర్నిపాటి వెంకటేశ్వర్లు,హోటల్ సుబ్బారెడ్డి,కావులవల్లె మహేష్,సాధుకొట్టం వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు, ప్రసాద్,బీరవోలు గురివిరెడ్డి,రాముడు,కూరాకుల సుబ్బారెడ్డి,సీనియర్ రిపోర్టర్ ఉప్పు రాజశేఖర్,వార్త ఇన్‌చార్జ్ రామదాసురెడ్డి,సీవీఆర్ నారాయణ,వార్త సుబ్బయ్య,నేను సైతం మధు,ఎయిర్‌టెల్ మనోహర్,యాగంటి శ్రీనివాసులు,జి.వి.కృష్ణ,జి.శేషఫణి,జి.రమణ,ఆకుల రామకృష్ణ బ్రదర్స్,గోకులదిన్నె కృష్ణమూర్తి,నీలి లచ్చన్న,లక్ష్మయ్య,నీలి ప్రభాకర్,కొత్తపేట తిమ్మరాజు,బీరవోలు పెద్దయ్య,యనకండ్ల పడిగలయ్య,వెంకటేశ్వర్లు, ఎద్దఎత్తున మహిళలు,బలిజ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

# కోసిగి అభివృద్ధిపై ఎంఎల్ఏ ప్రత్యేక దృష్టి..

:-పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మురళీమోహన్‌రెడ్డి..

**కోసిగి, నవంబరు 13, ప్రభాతవార్త :** మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి అభివృద్ధిపై ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాడని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు..ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కోసిగిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మతో కలసి ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా కోసిగిలోని 6 వార్డు నందు గల పెద్ద మసీద్ సమీపంలో పంచాయతీ నిధులు రూ. రెండు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ, అలాగే 6వ వార్డులోని శాంతినగర్, శ్రీ చైతన్య స్కూల్ వరకు రూ.5 లక్షలతో నిర్మించిన మంచినీటి పైప్ లైన్‌ను మురళీమోహన్‌రెడ్డి ప్రారంభించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాయకులు కోసిగి అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచారని, కేవలం వారు తమ పబ్బం గడుపుకునేందుకే తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారన్నారు.. అయితే ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, ధరణీధర్‌రెడ్డిలు కోసిగి అభివృద్ధికి పాటుపడుతామని ఇచ్చిన హామీలన్ని నేడు నెరవేరుతున్నాయన్నారు.. ముఖ్యంగా కోసిగి అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి చేయిస్తామన్నారు.. అనంతరం నూతనంగా వేసిన మంచినీటి కొళాయిలను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహాంతేష్, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, మాజజీ ఉస్మాన్, వక్రాణి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ


నూతన కొళాయిని ప్రారంభిస్తున్న మురళీమోహన్‌రెడ్డి..

జెడ్పీటీసీ దళవాయి మంగమ్మ, నాయకులు నాడిగేని నాగరాజు, హోళగుంద కోగిలయ్య, సంజీపోగు రాజేష్, రహీం, సన్నక్కి ఈరన్న, కాంట్రాక్టర్‌బసిరెడ్డి, ఎరుకల లక్ష్మన్న, కార్యకర్తలు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ఐఎంఎ పాత్ర కీలకం

- కోవిడ్ సమయంలో వైద్యులపాత్ర మరువలేనిది
- నంద్యాల్లో, విజయవాడలో ఐఎంఎ భవనాల నిర్మాణానికి కృషి

**నంద్యాల విద్య, నవంబరు 13, ప్రభాతవార్తః** దేశ, రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కోవిడ్ సమయంలో వైద్యుల పాత్ర రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పాత్ర ఎంతో కీలకమని ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డా.సహజానంద ప్రసాద్‌సింగ్ పేర్కొన్నారు. ఐఎంఎ 7వ రాష్ట్ర సదస్సులో నంద్యాలకు చెందిన డా.గుర్రాల రవికృష్ణ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేశారు. ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డా.సహజానంద ప్రసాద్ సింగ్, డా.వైయస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.శ్యాంప్రసాద్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి రానున్న సంవత్సర జాతీయ అధ్యక్షులు శరద్ అగర్వాల్, గత సంవత్సర జాతీయ అధ్యక్షులు డా.జైలాన్, ప్రపంచ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డా.రవివాన్ కేడ్‌ఖర్, గత సంవత్సర రాష్ట్ర అధ్యక్షులు డా.శ్రీనివాసరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఐఎంఎ సంస్థ సభ్యులు ప్రైవేట్, ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వైద్యులపై, ఆసుపత్రులపై జరుగుతున్నా హింసాత్మక సంఘటనలు నివారించడానికి కేంద్రస్థాయిలో ఓ ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యక్షులు డా.రవికృష్ణతో పాటు జనరల్ సెక్రెటరీగా ఫణిదర్, ఫైనాన్స్ సెక్రెటరీగా రవీంధ్ర, వచ్చే సంవత్సరానికి అధ్యక్షులుగా డా.జయచంద్ర నాయుడు, ఉపాధ్యక్షులగా డా.చక్రవర్తి తదితరులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంపీ పోచా మాట్లాడుతూ వైద్యుల సేవలు ప్రశంసనీయమని కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్యసేవలు అందిస్తు ఎందరో వైద్యులు మరణించారని వారికి నివాళ్లు అర్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శిలా ్ప మాట్లాడుతూ నంద్యాల్లో ఇంత పెద్దస్థాయిలో వైద్య



సదస్సు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఐఎంఎ భవనాల నిర్మాణానికి నంద్యాల్లో, విజయవాడలో ఏర్పాటుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. అధ్యక్షులు డా.రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేసు ్తన వైద్యుల సమస్యల పరిష్కారానికి ఐఎంఎ కృషిచేస్తుందని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు, ప్రజల అరోగ్య పరిరక్షణకు, ఆరోగ్యశిబిరాలకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డా.మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శి డా.అనిల్‌కుమార్, వైజ్ఞానిక కమిటీ చైర్మన్ డా.మధుసూదన్‌రావు, కార్యదర్శి డా.విజయభాస్కర్‌రెడ్డి, కన్వీనర్ డా.చంద్రశేఖర్, కోశాధికారి డా.పనిల్, రిస్పెప్షన్ కమిటీ చైర్మన్ డా.సహాదేవుడులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు అధ్యక్షులుగా ఎన్నికైన డా.రవికృష్ణను సన్మానించారు.

## కంకరగుర్రెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**బనగానపల్లె,నవంబర్13,ప్రభాతవార్త:** కేజీఆర్ విద్యాసంస్థల చైర్మన్,ప్రముఖ పారిశ్రామికవేత్త కంకర గుర్రెడ్డి మృతి చెందారు.కంకర గు ర్రెడ్డి మృతి పట్ల బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతాపాన్ని తెలియజేశారు.మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన కంకర గు ర్రెడ్డి బనగానపల్లె పట్టణంలో కేజీఆర్ విద్యాసంస్థల పేరుతో ఇంటర్,డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేశారు.ఇటీవలే కొద్దికాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు.ఆయన మరణవార్త తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం ఉదయం యాగంటిపల్లె గ్రామంలోని కంకర గుర్రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కంకర గుర్రెడ్డి ఎన్నో సంవత్సరాల నుండి తమకు సుపరిచితుడని అలాంటి వ్యక్తి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.గుర్రెడ్డి వ్యాపార రంగంలోనే కాకుండా విద్యారంగంలో కూడా రాణించారని గుర్తు చేసుకున్నారు.కంకర గుర్రెడ్డి కుటుంబ సభ్యులకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి,ప్రసాదరెడ్డి,కళాధర్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి,పుల్లారెడ్డి,రామసుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏమీ లేని విస్తరాకే ఎగిరెగిరి పడుతుంది

**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త ;** ఏమీ లేని విస్తరాకే ఎగిరెగిరి పడుతుంది, అన్నీ ఉన్న విస్తరాకు అణిగిమణిగి ఉంటుందన్న సామెత ఆదోనిలోని టీడీపీ పార్టీ నాయకులకు వర్తిస్తుందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏదో ఆశిస్తూరాజకీయ పబ్బం గడుపుకోవడానికి పూటకో ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబునాయుడు మెప్పు కోసం పోరాటం చేస్తున్నారన్నారు తప్పా దీనివల్ల ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. అవగాహన లోపంతో ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా, వైసీపీపైన, ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఆదోని నియోజకవర్గంలో జరుగుతున్న టువంటి అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నా, టీడీపీ వారికి మాత్రం అభివృద్ధి కనిపించడం లేదన్నారు. అలాగే ఎన్నికలు దగ్గర పడుతున్న సమయాన కొత్త క్తొ పార్టీలు పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్నాయని, తామేదో ఘనకార్యం సాధిస్తున్నామని, ప్రజల కోసం ప్రాణాలైనా అర్పిస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. సొంత బ్యానర్లు ఏర్పాటు చేసుకుని సొంత కమిటీలు ఏర్పాటు చేసుకుని ఆ కమిటీలకు తామే అధ్యక్షులమని ప్రకటించుకునే టీడీపీ నాయకులు ఏనాడైనా ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకోవాలని సూచించారు. 2024 సంవత్సరంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

## ఆదివారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయానికి సెలవా

**పత్తికొండ,నవంబర్13,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణం రైతుభరోసా కేం ద్రానికి ఎదురుగా ఉన్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్) కార్యాలయం ఆదివారం మూసివేయంతో పట్టణ ప్రజలు కార్యాలయానికి సెలవా అని చర్చించుకుంటున్నారు.మద్యం అక్రమ రవాణా,నాటుసారా,సారా తయారీలో ఉపయోగించే బెల్లం తదితర కేసుల్లో పట్టుబడిన వాహనాలు కార్యాలయ ఆవరణంలోనే ఉంచారు.కాని వీటికి ఎవరు కాపలాదారులు లేకపోవడంతో విలువైన సామాన్లు,వాహనాల విడి భాగాలను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకుపోతున్న కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు.పట్టుబడిన వాహనాలను యజమానులు చూసుకునేందుకు వస్తే వాటిల్లో స్పేర్‌పార్ట్స్ లేకపోవడంతో ఆ వాహనాలను విడిపించుకోకుండా అక్కడే వదిలేస్తున్నారు.స్పేర్‌పార్ట్స్ కనిపించకపోవడంలో సెబ్ అధికారుల పాత్ర ఏమైనా ఉందన్న అనుమానం పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యాలయానికి ఆదివారం సెలవు అన్నట్లుగా సెబ్ అధికారులు కార్యాలయం తెరవకుండా మూసివేశారు.కాగా పత్తికొండ సెబ్ స్టేషన్ పరిధిలో జరిగే అక్రమ ఇసుక రవాణా,నాటుసారా రవాణా,అక్రమ మద్యం రవాణా వంటి వాటిని నివారించాల్సిన సెబ్ అధికారులు ఇలా ఆదివారం మూసివేయడం తగదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ కార్యాలయంలో అధికారులు ఎప్పుడు ఉంటారో ఎప్పుడు వెళ్లిపోతారో అర్థంకాని పరిస్థితి ఉందని పలువురు చెబుతున్నారు.సంబంధిత జిల్లా అధికారులు ఈ కార్యాలయ పనివేళల పై దృష్టిసారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గోనెగండ్లలో నేటి నుంచి 55వ గ్రంథాలయవారోత్సవాలు

**గోనెగండ్ల నవంబరు 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి గిరిబాబు తెలిపారు.14వ తేదీన ప్రారంభోత్సవం,బాలలదినోత్సవం,15వ పుస్తక ప్రదర్శనం మారక ద్రవ్యాలపై అవగాహన,పుస్తక పఠనం 16న గాడిచర్ల హరిసర్వోత్తమరావు, వెంకటరమణయ్య,ఆర్ రంగనాథన్,పోతూరు నాగభూషణంను వారిని స్మరించుకోవడం,17న కవిసమ్మేళన,సెమినార్లు,రచయితల సందేశాలు 18వ తేదీన విద్యార్థులతో చిత్రలేఖన,వ్యాసరచన,క్విజ్ వక్తృత్వ పోటీలు మరియు క్రీడాపోటీలు 19న దీశా చట్టంపై అవగాహన,మహిళా సాదికారత,20గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం డిజిటల్ గ్రంథాలయల పై విద్యార్థులకు అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రాలయం ఎమ్మెల్యేపై జనేన నాయకుడు ఫైర్

- చిరంజీవి యువత, నియోజకవర్గ అధ్యక్షులు, జనసేన పార్టీ మండల నాయకులు రామాంజనేయులు

**కౌతాళం, నవంబర్13, ప్రభాతవార్త ;** మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడంపై జనసేన పార్టీ మండల నాయకులు రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం జనసేన నాయకులు రామాంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ మీరు 2009లో ఎమ్మెల్యేగా నటసార్వభౌమ నందమూరి తారకరామారావు స్థాపించిన టీడీపీ నుంచి గెలుపొందారన్న విషయాన్ని మరిచిపోరాదన్నారు. వారు కూడా సినిమా రంగం నుంచి వచ్చినవారేనన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. సినిమా రంగం నుంచి వచ్చి ఆయన తేదేపా పార్టీకి వ్యవస్థాపకుడు అయ్యారంటే సినిమా రంగం యొక్క మహత్యం తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. 2009 నుంచి 2019 వరకు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించినా అభివృద్ధిలో మాత్రం శూన్యం అని చెప్పారు. రోడ్లు పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. రోడ్లు ఎక్కడ పడితే అక్కడ గుంతలమయంగా, ఏ ఒక్క అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పార్టీలు మారడం తప్పా అభివృద్ధి చేసిందేమి లేదని వాపోయారు. సినీ రంగంలో ప్రావీణ్యం కలిగి, ఆత్మహత్యలు చేసుకున్న మూడు వందల కౌలు రైతులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున రూ.30 కోట్లు సొంత నిధులు ప్రజాశ్రేయస్సుకు పంచి పెట్టిన వ్యక్తిపై విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయ్, సిద్దప్ప, సుధాకర్, మల్లి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ లీక్

**గోనెగండ్ల నవంబరు 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లకు తాగునీటి అందించే పైపులైన్ లీక్ అవుతుంది. దీంతో నీరు గ్రామంలోని ట్యాంక్‌లకు సక్రమంగా నీరు అందక పోవడంతో నీటి విడుదల ఇబ్బందిగా మారనుంది.ఎస్ఎస్ ట్యాంక్ నుంచి గ్రామంలోకి నీటి ట్యాంక్‌కు వెళ్లే మెయిన్ పైప్‌లైన్ లీక్ అయినందుకు వెంటనే మర్మత్తు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నానరు.

### 27వ సారి కాలినడకన
## శ్రీశైలం చేరుకున్న గనిభక్తులు

**గడివేముల, నవంబర్13, ప్రభాతవార్త ;** కార్తీకమాసం సందర్భంగా గని గ్రామ భక్తాదులు 78 మంది 27వ సారి కాలినడకన శ్రీశైలం చేరుకున్నారు. భక్తులందరికీ పాదయాత్ర కమిటీవారు భోజన, వసతి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర కమిటీ భక్తులు గని ప్రతాపరెడ్డి, ఎలుకూరు శివప్ప, ప్రభాకర్‌రెడ్డి, సర్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు..



**కోసిగి, నవంబరు 13, ప్రభాతవార్త :** 55వ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 15వ తేది మంగళ వారం విద్యార్థులకు చిత్రలేఖనం(డ్రాయింగ్), వ్యాసరచన, వక్తృత్వంపై పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం ఇంచార్జ్ అధికారిణి ఆశాజ్యోతి తెలిపారు.. కోసిగిలోని కస్తూరీబా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు క్రీడల పోటీలు, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.. అలాగే 17వ తేదిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయబడుతుందన్నారు. ముఖ ్యంగా గ్రంధాలయాలను విద్యార్థులు, చదువుకున్న నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు వినియోగించుకుని జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని సూచించారు. అంతేకాక ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఈ గ్రంధాలయాలు పోటీ పరీక్షలకు చక్కని మార్గదర్శకంగా ఉంటాయన్నారు..

## రెండోసారి తెలంగాణ గడ్డ పై సత్తాచాటిన బేతంచెర్ల జానపద కళాకారుడు

- పుట్టింది దళిత కుటుంబంలో ఉన్న ఊరు మారుమూల ప్రాంతం
- మాణిక్యం మట్టిలోనైనా దాగదన్న సామెతను నిజం చేసిన మంటి సూరి

**బేతంచెర్ల,నవంబర్13,ప్రభాతవార్త:** జానపద కళలకు పుట్టినిల్లుగా చెప్పుకుంటున్న తెలంగాణ గడ్డ పై నాడు బేతంచెర్ల బిడ్డ గోపాల్ రేలా రే రెలా విజేతగా నేడు ముద్దవరం ముద్దుబిడ్డ మంటి సూరి సారంగదరియా విజేతగా సత్తా చాటాడు.పుట్టింది ఓ దళిత కుటుంబంలోనైనా మాణిక్యం మట్టిలోనైనా దాగదన్న సామెతను నిజం చేస్తూ మరోసారి జానపద గేయాలలో మంటి సూరిని విజేతగా ప్రకటించడంతో ముద్దవరం వాసులతోపాటు మండలవాసులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ముద్దవరం గ్రామానికి చెందిన మంటి చిన్న తిమ్మయ్య,మారెమ్మల కుమారుడైన మంటి సూరి చిన్నప్పటి నుండి గ్రామంలో జానపద గేయాలు వింటూ,పాడుతూ గడిపేవాడు.కుటుంబ పరిస్థితుల కారణంగా చదువుకు దూరమైన మంటి సూరి బేతంచెర్లలోని బాలకార్మిక స్కూల్‌లో 2003లో చేరి జానపద గేయాలకు మరింత పదును పెట్టుకున్నాడు.దీంతో తన గ్రామం పక్కనే ఉన్న పెద్దకొలుములపల్లె గ్రామానికి చెందిన నిజాంగారి గోపాల్ రేలా రే రెలా జానపద గేయాల విజేతగా నిలవడంతో మంటి సూరిలో ఉన్న జానపద కళాకారుడు మేల్కొన్నాడు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొని వనిత టీవీ నిర్వహిస్తున్న సారంగదరియా జానపద గేయాల కార్యక్రమానికి ఎన్నికయ్యాడు.మొదటి ఎపిసోడ్ నుండి పాఠకులతోపాటు న్యాయనిర్ణేతలను తన ప్రత్యేక శైలిలో జానపద గేయాలను ఆలపిస్తూ మంత్రముగ్దులను చేస్తూ వచ్చాడు.చివరిగా ఆదివారం రాత్రి శ్రీముఖి యాంకరింగ్‌లో జరిగే 26వ ఎపిసోడ్‌లో మంటి సూరిని న్యాయమూర్తులు చాచర్ల శ్యామ్,భీమ్,గద్దర్‌లు విజేతలుగా ప్రకటించడంతో కార్యక్రమం చూస్తున్న ముద్దవరం గ్రామస్తులు సూరి తోటి యువకులు సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ, ఉత్తరాంధ్ర,రాయలసీమకు చెందిన 20 మంది జానపద కళాకారులు మంటి సూరి విజేతగా నిలవడం చెప్పలేని ఆనందమని మిత్రులు మణి,హరి,బాలు,చిన్నగోవిందు, సూరి,నాగమద్ది,అయ్యస్వామి,చిన్నస్వాములు బ్రహ్మం,గ్రామ, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## షాహిదాకు ఆర్థిక సహాయం అందించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్,నవంబర్13,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన టీడీపీ కార్యకర్త యూసుఫ్ కుమార్తె షాహిదా తన కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు స్థానిక టీడీపీ నాయకులు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయం పై స్పందించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆదివారం వైద్యఖర్చుల నిమిత్తం షాహిదాకు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ షాహిదాకు మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎర్రబోలు పవన్ కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త కంకర గుర్రెడ్డి మృతి

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్,నవంబర్13,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన కేజీఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు,ప్రముఖ పారిశ్రామికవేత్త కంకర గుర్రెడ్డి(85) శనివారం రాత్రి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదివారం కంకర గుర్రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదే విధంగా యాగంటిపల్లె గ్రామానికి చెందిన సోమన్న గారి మల్లికార్జునరెడ్డి గత కొన్ని రోజుల క్రితం వెన్నుముఖ దగ్గర భాగం వద్ద శస్త్రచికిత్స చేయగా ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండడంతో అక్కడికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురి ంచి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే బీసీ వెంట టీడీపీ గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నాటుసారాపై అవగాహన సదస్సు - మార్పు చెందకపోతే పిడియాక్టు

**నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్తః** జిల్లాలో నాటుసారా తయారీ రవాణా,



అక్రమ నిల్వలపై జిల్లా ఎసీ ్ప రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సెబ్ ఆర్ రమణ అధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. మారుమూల గ్రామాలైన ఆత్మకూరు సబ్‌డివిజన్ అయిన సిద్దాపురం, కొట్టాల చెరువు గ్రామాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారుల అధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనంతరం అపరేషన్ 2.0లో భాగంగా నాటుసారా తయారీ, రవాణాలపై ప్రజలో ్ల అవగాహన, కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ మాట్లాడుతూ నాటుసారా తయారీ, తాగడం వల్ల ఆరోగ్యం చెడిపోవడంమే కాకుండా కుటుంబంలో కలహాలు రావడానికి అవకాశం ఉందన్నారు. నాటుసారా ప్రభావం మీ పిల్లలపై పడి మీ జీవితాలు కూడ అందకారంలోకి వెళ్లిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. నాటుసారాతో కుటుంబాన్నిపోషించుకోవాలని అనే దౌర్భాగ్యస్థితికి వెల్లకూడదని సూచించారు. ఇప్పటికైనా నాటుసారా తయారీ, రవాణా విక్రయం మూసివేయాలని ఆయన అదేశించారు. మార్పురాని పక్షంలో పిడియాక్టు నమోదుచేసి జిల్లా బహిస్కరిస్తామని కోర్టులో శిక్షపడితే 8 సంవత్సరాల వరకు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో రమణతో పాటు ఆత్మకూరు, నందికోట్కూరు. సెబ్ ఇన్‌స్పెక్టర్లు టౌన్‌సిఐ సుబ్రమణ్యం, పాములపాడు ఎస్ఐ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 'జగనన్న కాలనీలను సందర్శించిన జనసైనికులు ..'

**కొలిమిగుండ్ల, నవంబరు 13, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలకేంద్రంలోని జగనన్న కాలనీతో పాటు, మండలంలోని పలు గ్రామాల జగనన్న కాలనీలను జనసేన నాయకులు ఆదివారం పరిశీలించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న ఇల్లు - పేదలకు కన్నీళ్లు అన్న నినాదంతో జన సైనికులు జగనన్న కాలనీలు పర్యటిస్తూ సమస్యలను తెలుసుకొని కాలనీల ప్రోగ్రెస్ ను జనసేన పార్టీ సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇందులో బాగంగా జనసేన నాయకులు బాస్కర్, కెవి.నాగేంద్ర, పత్తి సురేష్, గురప్ప, మద్దిలేటి, కుళ్లాయప్ప, శివగోపాల్ తదితరులు జగనన్న కాలనీలను సందర్శించి, అక్కడి పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు, ఇబ్బందులు, సమస్యలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీల్లో ఎటువంటి పురోగతి లేదని జనసేన నాయకులు విమర్శించారు.

## నాయకత్వ శిక్షణకు ప్రిన్సిపాల్ ఎంపిక

**మహానంది, నవంబరు 13, ప్రభాతవార్తః** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు అహ్మదాబాద్‌లో జరిగే నాయకత్వ శిక్షణకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. పాఠశాల విద్య, ప్రమాణాల వృద్ధి కొరకు పాఠశాల ప్రధానాచార్యులకు నాయకత్వ శిక్షణ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అందులో భాగంగా నవంబరు 20 జరిగే రాష్ట్రంలోని అని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల శిక్షణ నిమిత్తం వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈశిక్షణ సుమారు వారం రోజుల పాటు ఉంటుందని ఆయన తెలిపారు. వివిధ ప్రమాణాల అభివృద్ధి కొరకు ప్రతిష్టాత్మక ఐఐఎం అహ్మదాబాద్ ఈశిక్షణ ఇవ్వనుంది. ఈయన ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

## 14నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**పాములపాడుటౌన్,నవంబరు13,ప్రభాతవార్త :** ఈనెల14నుంచి 17వతేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాములపాడులోని గ్రంథాలయంలో ఈనెల14న బాలల దినోత్సవం,16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం,17న స్వాతంత్ర్యసమరయోధుల ప్రసంగాలు,18న విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖన,వకృత్వ పోటీలు,19న మహిళ దినోత్సవం,20న అక్షరాస్యతదినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి తెలిపారు.

# అనుమతి లేకుండా ఐదు అంతస్థుల భవననిర్మాణం..!

## - మున్సిపల్ అధికారుల మాయలీలలు



**నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో రోజు రోజుకు చిత్ర విచిత్ర సంఘటనలు, అవినీతి అరోపణలు యధ్దేచ్ఛగా జరుగుతున్నాయి. గత ఐదు నెలల కాలంలో మున్సిపల్ కార్యాలయంలో అనేక సంఘటనలు జరిగాయి. రూ.23 వేల అవినీతి జరిగిందని నలుగురు మున్సిపల్ ఉద్యోగులైన మేనేజరు, సి-4 క్లర్కు, ఇద్దరు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేశారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో రూ.10 లక్షల సొమ్ముస్వాహా అయిందని సాక్షాత్తు ఓ న్యాయవాది మున్సిపల్ కమిషనరుకు అధారాలతో సమర్పించినా చర్యలు శూన్యం. ఎల్ఇడి బల్బుల్లో ఓ ఇంజనీరింగ్ అధికారి చేతివాటం రూ.1.16 కోట్ల బిల్లులు మాఫిచేసేందుకు యత్నం, కుక్కల అపరేషన్‌కు రూ.19.18 లక్షల ఖర్చు కాకిలెక్కలతో ఆ అధికారికి భారీ ముడుపులు, సచివాలయాల్లో ప్రతిపనికి ఒకరేటు, సిటిజన్ చార్టర్ పాటించని ఉద్యోగులు అంటూ ఎన్నో కథనాలు ప్రభాతవార్తలో ప్రచురితమయ్యాయి. ఈవార్తలన్నింటినికి అనంతపురం మున్సిపల్ రీజినల్ డైరెక్టరు ఎంవిఎస్ మూర్తి స్పందించి వీటికి వివరణలు ఇవ్వాలని అదేశించినట్లు సమాచారం. గత మున్సిపల్ సమావేశంలో ప్రతిపక్ష కౌన్సిలర్ ఖండేశ్యాంసుందర్ లాల్ బాలాజీ కాంప్లెక్స్ పరిధిలో మైనరు పేరిట భవన నిర్మాణానికి అనుమతులు ఎలా మంజూరు చేశారంటూ సభాముఖంగా ప్రశ్నించారు. అదేప్రాంతంలో అక్రమ కట్టాడాలు జరుగుతున్నాయని అపాలని లేనిచో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాచేస్తానని హెచ్చరించారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా పట్టణ ప్రణాళిక విభాగం వారు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహారించడం విశేషం. నంద్యాల ప్రభుత్వాసుపత్రి సమీపంలో ఓ వామపక్ష పార్టీ కార్యాలయ దగ్గరలో అనుమతులు లేకుండా మరో ఐదు అంతస్థుల భవన నిర్మాణం కొనసాగుతుందంటే అవినీతి ఏ స్థాయిలో ఉందోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్కింగ్ లేకుండా నిర్మాణం చేపట్టారని, అపార్టుమెంటు వెనుకవైపు గ్యాపు లేకుండా ఇష్టారాజ్యంగా కట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఐదు అంతస్థుల భవనంలో ఎన్ని ఇళ్లు నిర్మిస్తున్నారో ఆ దేవునికే తెలియాలి. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవిస్తే ఎంత ప్రాణనష్టం జరుగుతుందో అధికారులకే తెలియాలి. ఈనిర్మాణంలో అధికారులకు భారీగా ముడుపులు ముట్టాయని అరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని 42 వార్డుల్లో ఎన్ని అనధికార నిర్మాణాలు చేపడుతున్నారో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రికలుగా భావించే సచివాలయాల్లో పనితీరు మెరుగు పడకపోవడం, అవినీతికి పాల్పడడం విశేషం. సంజీవనగరు ప్రాంతంలో ఓ ప్రజాప్రతినిధి ఇంటిసమీపంలో 3 గృహాలకు అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. సమస్యను మీడియాకు తెలపాల్సిన అధికారులు ఫోన్‌చేసినా లిఫ్ట్‌చేయకపోవడం విశేషం.

## శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో.. నవగ్రహ విగ్రహాలు ధ్వంసం

**మిడుతూరు, నవంబర్13, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణలో ప్రతిష్టింపబడిన నవగ్రహ విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దేవాలయ ఆవరణలో దాతలు ప్రత్యేక గది నిర్మించి అందులో భక్తులు పూజలు చేసుకునేందుకు వీలుగా నవగ్రహ విగ్రహాలు ప్రతిష్టించారు. గతంలో దేవాలయం ముందు భారీ తలుపులు ఉండేవి. కాగా దేవాలయం ప్రధాన ద్వారం వైపు నూతన రాజగోపురం నిర్మాణం జరుగుతుంది. కావునా దేవాలయం లోపలికి సులభంగా ప్రవేశించడానికి అవకాశం ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు నవగ్రహాలను పెకలించి ధ్వంసం చేసి చెల్లాచెదురుగా పడవేశారు. అక్కడి సంఘటన పరిస్థితులను గమనిస్తే విగ్రహాల కింద ఏమైనా ఉంటాయని దురుద్దేశంతో వాటిని తొలగించి ధ్వంసం చేసినట్లు కనపడుతుంది. 117 ఎకరాల మన్యం ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామికి కాపలా కరువైంది.



## బస్సు సర్వీసులను ప్రారింభించిన ఎమ్మెల్యే..



**గూడూరు, నవంబర్ 13 (ప్రభాతవార్త) :** గూడూరులో ఆదివారం కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ కొత్తగా మంజూరు అయిన ఆర్టీసి బస్సు సర్వీసులను ప్రారంభించారు. పట్టణానికి చెందిన సద్దాంహుస్సేన్ జిల్లాలో ఆయా మార్గాలల్లో బస్సులను నడిపిందేందుకు ఆర్టీసి రూట్లలో తిప్పేందుకు నూతన బస్సులను కొనుగోలు చేసుకున్నాడు. వీటిని ఎమ్మిగనూరు నుంచి కర్నూలు వరకు బస్సు సర్వీసులను తిప్పేందుకు అనుమతి పొందాడు. కొత్తగా వచ్చిన బస్సుల వల్ల ప్రయాణీకులకు ఇబ్బందులు ఉండవని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ అస్లాం, రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న, కౌన్సిలర్లు ఖలీల్, నంద కిశోర్, మద్దిలేటి, మునగాల సర్పంచు రామాంజినేయులు, పట్టణ కన్వీనర్ ఆబేలు, వైకాపా నాయకులు దండు శ్రీను, పాముల శివ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

**సొసైటీ డైరెక్టర్ పత్తి రంగడను పరామర్శించిన ఎమ్మెల్యే :** గూడూరు సొసైటీ డైరెక్టర్ బోయ పత్తిరంగడును ఎమ్మెల్యే సుధాకర్ పరామర్శించారు. గత నెల రోజుల కిందట ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల గూడూరుకు చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధాకర్ ఇంటికి వెళ్లి రంగడును పరామర్శించారు.

## చంద్రబాబు పర్యటను విజయవంతం చెయ్యండి



**క్రిష్ణగిరి, నవంబర్13, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 16వ తేదిన పత్తికొండకు వస్తున్నందున ఆయన పర్యటనకు టి.డి.పి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చెయ్యాలని పత్తికొండ ఇన్‌ఛార్జ్ కె.యి శ్యాంబాబు పార్టి శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజు కంభాలపాడు గ్రామంలో క్రిష్ణగిరి మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లారన్నారు. వాళ్ల చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. వీరి పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి కుంటు పడిందన్నారు. కనుక ప్రతి ఒక్కరు కదిలి వచ్చి చంద్రబాబు పర్యటను విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో మండల టి.డి.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టాల నుండి బయటపడాలంటే టీడీపీకి పట్టం కట్టాలి

**- ధర్మారం సుబ్బారెడ్డి**

**బేతంచెర్ల, నవంబర్13, ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రభుత్వం అనేక రూపాల్లో వేధిస్తున్న కష్టాల నుండి బయటపడాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీకి పట్టం కట్టాలని డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి కోరారు. బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని 4,9వ వార్డులలో ఆదివారం బాదుడే బాదుడు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న పన్నుల భారాన్ని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను వివరించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న కష్టాల నుండి బయటపడేందుకు ప్రతిఒక్కరు జగన్ ప్రభుత్వం చేస్తున్న నిర్వాకాన్ని బహిరంగంగానే ప్రశ్నిస్తూ వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని ఆయన కోరారు. ఆయనతోపాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, బీసీ సెల్ నాయకుడు ఎర్రమల్ల నాయుడు, డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, మండల టీడీపీ కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, స్థానిక నాయకులు ఆవులు రామకృష్ణ, రామ్మూర్తి, ఉన్నం చంద్రశేఖర్, సుధాకర్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# అటో మోటర్‌సైకిల్ డీ - దంపతులకు తీవ్రగాయాలు

**: చికిత్సనిమిత్తం 108వాహనంలో అసుత్రికి తరలింపు**





**పగిడ్యాల, నవంబరు 13, ప్రభాతవార్త :** అటో -మోటర్ సైకిల్ డీ కొనడంతో దంపతులు తీవ్రగాయాలకు గురికాగా చికిత్స నిమిత్తం 108వాహనంలో కర్నూలు ప్రభుత్వ అసుత్రికి తరలించిన ఘంటన అదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు పగిడ్యాలకు చెందిన సవారి నాయుడు భార్య సువర్ణమ్మ నందికొట్కూరుకు మోటర్‌సైకిల్‌పై వెళ్తున్నారు. నందికొట్కూరు నుండి అటో వస్తున్నం నేపథ్యంలో పగిడ్యాల సమీపంలో ఉన్న భారత్ పెట్రోల్ బంకు వద్ద అటో మోటర్‌సైకిల్ ఢీకొనడంతో సవారి నాయుడు కాలు విరిగిపోయింది. భార్య సువర్ణమ్మ తీవ్రగాయలకు గురి అయ్యారు. అటో- మోటర్ సైకిల్ డీకొన్ననేపథ్యంలో నాయుడు, అయన భార్య సువర్ణమ్మ ఒక చోటు పడ్డారు. ద్విచక్రవాహనంతో వెళ్తున్నవారు సృహతప్పి పడిన దంపతులను చికిత్సనిమిత్తం 108వాహానానికి తరలించారు. కర్నూలు ప్రభుత్వ అసుపత్రిలో చికిత్సపొందుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## అవినీతి,అక్రమాలతో చరిత్రహీనుడుగా చంద్రబాబు



**జూపాడుబంగ్లా ,నవంబర్ 13 ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో జరిగిన అవినీతి అక్రమాలతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చరిత్రహీనుడుగా మిగిలిపోతారని జెడ్పీటీసీ సభ్యులు పోచా జగదీశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అయిదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, అరాచకాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సరిచేసుకుంటూ పరిపాలన కొనసాగిస్తుంటే ప్రతిపక్షాలు, ఎల్లోమిడియా దాడులు చేయడం విచారకర మన్నారు. ప్రజలు వారు చేసే దాడులను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలపై సోషియల్ అడిట్‌కు తాము సిద్దంగా ఉన్నామని ప్రతిపక్షాలకు ఆయన సవాల్ విసిరారు. సామాజిక స్పృహ కలిగిన వారందరు టిడిపి, ఎల్లామిడియాల అరాచకాలను ఎదిరించి, వారి నాటకాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రజలు వాస్తవాలను గమనించాలని ఆయన కోరారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా పేదలకు గృహనిర్మాణం కోసం ప్రభుత్వం గృహ యజ్ఞం చేస్తుందన్నారు. ఇళ్ల స్థలాల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో అత్యంత విలువైన ప్రాంతాల్లో కూడా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన సిఎం పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. రాష్ట్రంలో వివిధ పథకాల కింద విడతల వారిగా 9 లక్షల గృహ నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఇంటి స్థలంపై పూర్తి హక్కులు కల్పించిన దాఖలాలు లేవని, ప్రస్తుతం అక్క చెల్లమ్మల పేరు మీద ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేయించి, వారికి పూర్తి హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తాగునీరు, కరెంటు, డ్రైనేజీ, రోడ్డు నిర్మాణాల వంటి కనీస సౌకర్యాలను తమ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. టిడ్కో ఇళ్లలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించని టిడిపి నాయకులు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించడం తగదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పవన్‌కళ్యాణ్ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

## రామాలయంలో అఘోరస్వాముల ప్రత్యక్షం

**- కార్తీక పౌర్ణమి సందర్బంగా స్వామివారికి అన్నాభిషేకం**



**నంద్యాల హాస్పటల్, నవంబరు 13, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల పట్టణం రామాలయంలో మహాదేవుని అన్నాభిషేకం కార్యక్రమం అశేషభక్త సందోహంతో నిర్వహించినట్లు కమిటీ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, మధుసూధన్‌రావు, దేవరశెట్టి శ్రీనివాసరావు, గురుప్రసాద్‌లు పేర్కొన్నారు. అరుద్ర జన్మదిన నక్షత్రం సందర్భంగా రామాలయంలో అన్నాభిషేక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. స్మారపండిట్ యాదవల్లి కార్తీకేయ శర్మ ఈరోజు జరిగిన కార్యక్రమాన్ని భక్తులకు వివరించారు. దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మంగళహారతి అయినతరువాత కాశీక్షేత్రం నుంచి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనార్థం వెళ్తున్న అఘోరస్వాములు ఉన్నట్లు ఉండి రామాలయంలోకి ప్రవేశించారు. అకస్మాత్తుగా వచ్చిన ఈఅఘోరాలు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులందరిని అశీర్వదించారు. యాదిచ్ఛికంగా జరిగిన ఈసంఘటనతో అక్కడున్న భక్తులందరు ఇది పరమేశ్వరుడి లీలా అని భావించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మహాదేవుని అన్నాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆర్థర్



**నందికొట్కూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:** తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆదివారం నాడు దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే ఆర్థర్‌కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు శ్రీవారి జ్ఞాపికతో పాటు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు.

## పందిపాడులో కార్తీకమాస సామూహిక వనభోజన కార్యక్రమం



**కర్నూలు న్యూసిటీ, నవంబరు 13, ప్రభాతవార్త:** పందిపాడులో టిడిపి నాయకులు శేఖర్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వాములు, శివస్వాముల ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో టిడిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం కార్తీకమాస సామూహిక వనభోజనకార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో హార్షించదగ్గ విషయమన్నారు. ప్రతిఒక్కరు ఏదోఒక సందర్భంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. అంతకు ముందు టిజిఆర్ ఫంక్షన్‌హాల్, సిఆర్‌సి కన్వెన్షన్ హాల్‌లో పలు వివాహ నిఖా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఓర్వకల్లు మండలం బొడ్డువాని పల్లె శ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకొని కార్తీకవన భోజనకార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్కారి సేవగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్13, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

## మెరుగైన వైద్యానికి వైయస్ఆర్ ప్రభుత్వం భరోసా

**నంద్యాల క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** మెరుగైన వైద్యానికి వైయస్ఆర్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి 16 మందికి రూ.15 లక్షలు ఆర్థికసాయాన్ని లబ్దిదారులకు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంత పల్లెలకు మెరుగైన వైద్యం అందించేందుకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంల వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్ధికచేయూత అందిచడం జరిగిందన్నారు. ఇప్పటికి వేల మందికి సిఎం సహాయనిధి అందిందన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు వైద్యసేవలు బలోపేతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జగనన్న పాలనలో రాష్ట్రంలోని వైద్యం అందని నిరుపేదలకు సబ్‌సెంట్‌గా వైద్యసేవలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలరు కృష్ణమోహన్, మాజీ సర్పంచు రామసుబ్బారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, బాషా, మాజీ కౌన్సిలరు దేశం సుదాకర్‌రెడ్డి, అనిల్ అమృతరాజ్, జాకీర్ ఉశేన్, పున్నాశేషయ్య, న్యాయవాది ప్రతాపరెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే వైయస్ఆర్ ప్రభుత్వ లక్ష్యం

**- 100కు 90 శాతం పేదలకు లబ్ధి**

**- మిగిలిన 10 శాతం కొరకు వెతికివెతికి లబ్ధిచేకూర్చడం**



**నంద్యాల క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేయడంతో పాటు అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పాలనను ముందుకు తీసుకుపోతున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. 7వ వార్డు కౌన్సిలర్ కలాం బాష, వైసీపీ నాయకులతో కలిసి గడప గడప మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఇంటింటా వెళ్లిన ఆయన జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు క్షుణ్ణంగా వివరించారు. వార్డులో మురికినీరు ఎక్కువగా ఉన్నందున దోమలు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. అక్కడే ఉన్న అధికారులకు తక్షణమే సమస్యను పరిష్కరించాలని అదేశాలు జారీచేశారు. రెండు నూతన ఫాగింగ్ మిషన్లు ఏర్పాటుచేసి ప్రారంభించారు. ప్రభుత్వ పథకాల అమలుతీరును నూతన ఒరవడికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని నవశకంగా రూపురేఖలు మారుస్తారన్నారు. అప్పటి తెదేపా పాలకుల పాలనలో తూతూమంత్ర పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఉన్న పథకాలు కూడ కత్తిరించి పరిపాలన చేశారని గుర్తుచేశారు. జగనన్న ప్రభుత్వంలో 100కు 10 శాతం మిగిలిన లబ్దిదారులకు లబ్దిచేకూర్చేందుకు వెతికి వెతికి లబ్దిపొందేందుకు కృషిచేస్తున్నారని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని పారదర్శకపాలన అంటే ఇదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కమిషనరు రవీంద్రారెడ్డి, రాష్ట్ర బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్యకలల డైరెక్టరు సునీత అమృతరాజు, వైస్ చైర్మన్ పాంషావలి, వైసిపీ నాయకులు రఫీ, గండి కరీమ్, ఉశేన్‌సా, అబిబుల్లా, హీమామ్, ఇలియాస్, రజాక్‌మియా, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఆదోనిటౌన్, నవంబర్13, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. ఈ మేరకు పట్టణశివారులోని సిరుగుప్ప క్రాస్ రోడ్డు వద్ద వాహనాలతనిఖీ చేస్తుండగా ఆదోని పట్టణానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి తన ఆటోలో 14 బాక్సులు ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు తీసుకొని వస్తూ పట్టుబడినట్లు చెప్పారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ శివప్రసాద్, పీసీలు శ్రీనివాస్, సోమేష్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## మాటలతో కాలక్షేపం చేస్తున్న.. వైసీపీ ప్రభుత్వం

**- జగనన్న కాలనీని పరిశీలించిన జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప**

**- అడ్డుకున్న వైసీపీ సోసల్ మీడియా నాయకులు**

**ఆదోనిటౌన్/ఆదోని రూరల్, నవంబర్13, ప్రభాతవార్త ;** వైసీపీ ప్రభుత్వం జనగన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా వట్టి మాటలు చెబుతూ కాలక్షేపం చేస్తుందని జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప అన్నారు. ఆదివారం పట్టణంలోని మండగిరిలో జనగన్న కాలనీని జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు పరిశీలించారు. కాలనీ పరిశీలనను వైసీపీ సోషల్ మీడియా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామాంజనేయులు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య బాహాబాహీ మాటల యుద్ధం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే తప్పా చేతల ప్రభుత్వం కాదన్నారు. 2023 జూన్ నెల కల్లా జగనన్న కాలనీ ఎక్కడ పూర్తి చేస్తారని, ఇప్పటివరకు ఆదోని నియోజకవర్గంలో దాదాపు 10 వేలు, ఇప్పటవరకు 400 మాత్రమే వివిధ దశలలో నిర్మాణం చేశారని, 2023 జూన్ కల్లా 90శాతం ఎక్కడ పూర్తి చేస్తారన్నారు. జగనన్న కాలనీల్లోకి టూటౌన్ సీఐ శ్రీనివాస్ నాయక్ ప్రవేశం చేసి ఇరువర్గాలకు సర్ది చెప్పి అక్కడి నుంచి పంపి వేశారు.

